A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి
APTEL 2023/16425
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 141 శుక్రవారం 15 డిసెంబర్ 2023 పేజీలు 4. వెల :4 /

# ఉద్దానం దశాబ్దాల పెండింగ్ సమస్యకు మీ బిడ్డ శాశ్వత పరిష్కారం'...– సీఎం జగన్

**-రూ. 785 కోట్ల ఖర్చుతో వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సుజల ధార ప్రాజెక్టు.**

**-నాడు మాటిచ్చా.. నేడు చేసి చూపించి మీ ముందుకు వచ్చా.. సీఎం జగన్-పొలిటికల్ నాన్ లోకల్స్ మన రాజధానిని నిర్ణయిస్తారా..**

**-3 నెలల్లో ఈ క్యాన్సర్ గడ్డను శాశ్వతంగా తొలగించే తీర్పివ్వండి.. పలాస సభలో సీఎం జగన్.**



ఆంధ్ర ప్రగతి పలాస డిసెంబర్ 14:
'ఉద్దానం అంటే ఉద్యానాల వనం అటువంటి ఈ పచ్చని ప్రాంతాన్ని కిడ్నీ మహమ్మారి రూపంలో ప్రజల జీవితాలను అల్లకల్లోలం చేసింది. ఈ పరిస్థితిని నా పాదయాత్రలో కళ్లారా చూశా. ఈ ప్రాంతంలో పాదయాత్ర సమయంలో ప్రజల గోడు చెప్పినప్పుడు నేను చెప్పిన మాట నాకు ఇప్పటికీ గుర్తుంది. నేను చూశాను. నేను విన్నాను. నేను ఉన్నాను. అన్న మాట నాకు గుర్తుంది. 2018 డిసెంబర్ 30 తేదీన ఇచ్చిన మాట ప్రకారం 200 పడకల ఆసుపత్రి నిర్మిస్తానని చెప్పి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి మీ బిడ్డ మీ ఎదురుగా నిలబడినందుకు గర్వపడుతున్నా.' అని సీఎం జగన్ పేర్కొన్నారు. ఉద్దానం కిడ్నీ సమస్య పరిష్కారం కోసం రూ. 85 కోట్లతో నిర్మించిన డా. వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్, రూ. 700 కోట్ల ఖర్చుతో నిర్మించిన వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టను సీఎం జగన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలాస రైల్వే గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎక్కడా ఎక్కడా ఆలస్యం జరగకుండా కిడ్నీ రీసర్చ్ సెంటర్, 200 పడకల ఆసపత్రి నిర్మాణాలకు నిధులు, అనుమతులు ఇచ్చామన్నారు. ఉద్దానం ప్రాంతంలో ఈ సమస్య ఉందని తెలిసినా కూడా గతంలో ఏ పాలకుడూ ఆలోచన చేయడానికి కూడా సాహసించని సమస్యను మీ బిడ్డ ప్రభుత్వంలో రూ. 785 కోట్లు ఖర్చు పరిష్కారించామని సీఎం జగన్ పేర్కొన్నారు. 2018 లో మీకు మాటిచ్చి 2020 ఏప్రిల్ లో రెండు పథకాలు మంజూరు చేసి 2023 అంటే నేడు పూర్తి చేసి మీ బిడ్డ మీ ఎదుటకు వచ్చి నిలబడ్డాడని ఇప్పుడు మీకు మంచి చేసింది ఎవరో ఆలోచించుకోవాలని ప్రజలకు సూచించారు.

# 'అన్నా గౌరవంగా తప్పుకోండి"...

**- ఎమ్మెల్యేలకు, మంత్రులకు సీఎం జగన్ సూచన.**

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 14:
ఏపీ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఎన్నికలకు మరో నాలుగు నెలలు మాత్రమే సమయం ఉండటంతో అన్ని రాజకీయ పార్టీలు గెలుపుపై ఫోకస్ పెట్టాయి. ముఖ్యంగా అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేక దృష్టి సారించింది. గెలిచే అభ్యర్థులకే టికెట్లు కేటాయిస్తానని పార్టీ అధినేత జగన్ గత రెండేళ్లుగా చెబుతూ వస్తున్నారు. తాజాగా ఆయన ఆ మాటలను నిజం చేస్తూ.. గెలిచే అభ్యర్థులకే టికెట్లను కేటాయించారు.

దీనిలో భాగంగానే 11 నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చి సంచలనం సృష్టించారు. వీరిలో తనకు దగ్గరైన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి సైతం జగన్ టికెట్ కేటాయించలేదు. మంత్రి విడుదల రజినికి సైతం స్థానచలనం తప్పలేదు. చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి మార్చి విడుదల రజినికి గట్టి షాకే ఇచ్చారు. కొందరి ఎమ్మెల్యేల పనితీరుపై వ్యతిరేకత రావడంతో.. వారి స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

మరికొంతమంది ఎమ్మెల్యేలను మార్చే యోచనలో సీఎం జగన్ ఉన్నట్టు అధికార పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దాదాపు 40 స్థానాలకు పైగానే అభ్యర్థులను మారుస్తారనే ప్రచారం జరుగుతుంది. సర్వేల్లో వెనకపడిన ఎమ్మెల్యేలను పక్కన పెట్టాలని సీఎం జగన్ నిర్ణయించుకున్నారు. వారి స్థానంలో బలమైన అభ్యర్థులను పోటీ చేయించాలని జగన్ భావిస్తున్నారు. సర్వేలో వ్యతిరేకత ఉన్న ఎమ్మెల్యేలను పిలిపించుకుని వారితో సీఎం జగన్ ప్రత్యేకంగా మాట్లాడుతున్నారు.

ఈసారి టికెట్ ఇవ్వలేనని.. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. ఎమ్మెల్సీ పదవి, రాజ్యసభ పదవులు ఇస్తానని పలువురికి జగన్ హామీ ఇస్తున్నారు. వయస్సులో తన కంటే పెద్దవారిని ...అన్నా మీకు టికెట్ ఇవ్వలేను. దయచేసి గౌరవంగా తప్పుకోండని ఎమ్మెల్యేలను , మంత్రులను సీఎం




జగన్ కోరుతున్నారు. నేను తప్పించాననే మాట రానివొద్దు .. వ్యక్తిగత కారణాలతో మీరే పోటీకి దూరంగా ఉంటున్నామని ప్రకటించి తప్పుకుంటే ప్రజల్లో మీకు గౌరవం ఉంటుందని పలువురు సీనియర్ నేతలకు సీఎం జగన్ సూచించారని తెలుస్తుంది.

జగన్ తీసుకున్న ఈ నిర్ణయంపై కొందరు ఎమ్మెల్యేలు అంగీకారం తెలిపగా.. మరికొందరు కినుకు వహించారు. ఈ సమయంలో వేరే పార్టీకి వెళ్లిన పెద్దగా ఒరిగేదేమీ లేకపోవడంతో టికెట్ దక్కని ఎమ్మెల్యేలు మౌనంగా ఉంటున్నారు. మొత్తానికి సీఎం జగన్ పార్టీ నేతలకు టికెట్ల విషయంలో ఓ స్పష్టత ఇచ్చినట్టే కనిపిస్తుంది. ఇక అధికారికంగా ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటనే మిగిలుంది. **మిగతాది 4లో...**

# ఏపీలో టెన్త్ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల.

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 14:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024 మార్చి మాసంలో టెన్త్, ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్టుగా విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటించారు. గురువారంనాడు విజయవాడలో మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. 2024 మార్చి 18 నుండి 30వ తేదీ వరకు టెన్త్ పరీక్షలు నిర్వహించనున్నట్టుగా మంత్రి వివరించారు. అదే విధంగా మార్చి 1 నుండి 15వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది ఏప్రిల్ మాసంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఎన్నికలకు ముందే టెన్త్, ఇంటర్ పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మార్చి మాసంలోనే పరీక్షలను నిర్వహించనున్నారు.

వచ్చే ఏడాది ఏప్రిల్ మాసంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఎన్నికలకు ముందే టెన్త్, ఇంటర్ పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మార్చి మాసంలోనే పరీక్షలను నిర్వహించనున్నారు.

టెన్త్ క్లాస్ పరీక్షల టైమ్ టైబుల్
మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్
మార్చి 19న సెకండ్ లాంగ్వేజ్
మార్చి 20న ఇంగ్లీష్,
మార్చి 22న గణితం
మార్చి 23న ఫిజికల్ సైన్స్
మార్చి 26న బయాలజీ
మార్చి 27న సోషల్ స్టడీస్

టెన్త్ పరీక్షలను ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు నిర్వహించనున్నారు. టెన్త్, ఇంటర్ పరీక్షలకు సంబంధించి 16 లక్షల మంది విద్యార్థులు హాజరు కానున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. ఆరు లక్షల మంది టెన్త్ క్లాస్ పరీక్షలకు హాజరుకానున్నారని మంత్రి వివరించారు.

ఇంటర్ పరీక్షల షెడ్యూల్
ఇంటర్ ఫస్టియర్
మార్చి 1న సెకండ్ లాంగ్వేజ్
మార్చి 4న ఇంగ్లీష్
మార్చి 6న గణితం 1-ఏ, బోటనీ -1, సివిక్స్-1
మార్చి9న గణితం 1-బీ, జువాలజీ -1, హిస్టరీ-1
మార్చి 12న ఫిజిక్స్-1,ఎకనామిక్స్-1,
మార్చి 14న కెమిస్ట్రీ-1, కామర్స్ -1, సోషయాలజీ -1, ఫైన్ ఆర్ట్స్,మ్యూజిక్ -1,
మార్చి 16న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-1, లాజిక్ పేపర్-1, బ్రిడ్జి కోర్సు లెక్కలు-1
మార్చి 19న మోడర్న్ లాంగ్వేజ్-4,జాగ్రఫీ -1

ఇంటర్ సెకండియర్ షెడ్యూల్
మార్చి 2న సెకండ్ లాంగ్వేజ్ -2
మార్చి5న ఇంగ్లీష్ -2
మార్చి 7న గణితం -2, బోటనీ -2, సివిక్స్ -2
మార్చి 11న గణితం పేపర్ -2బీ, జువాలజీ-2, హిస్టరీ-2
మార్చి 13న ఫిజిక్స్-2, ఎకనామిక్స్ -2
మార్చి 15న కెమిస్ట్రీ -2, కామర్స్ -2, సోషయాలజీ-2, ఫైన్ ఆర్ట్స్ ,మ్యూజిక్ పేపర్ -2
మార్చి 18న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ -2, లాజిక్ పేపర్ -2, బ్రిడ్జి కోర్సు లెక్కలు -2
మార్చి 20న మోడర్న్ లాంగ్వేజ్-2, జాగ్రఫీ-2





# అందుకే లోక్ సభపై దాడి చేశాం..!

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ డిసెంబర్ 14:
లోక్ సభ పై దాడికి దాదాపు కొన్ని నెలల ముందుగానే ప్లాన్ చేసినట్టు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. మొత్తం ఆరుగురు నిందితులు ఈ స్కెచ్ వేసినట్టు వెల్లడించారు. వీరిలో ఐదుగురిని అరెస్ట్ చేశారు. మరొకరి కోసం గాలిస్తున్నారు. అయితే...అదుపులో ఉన్న ఐదుగురినీ విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ దాడికి కారణాలేంటో ఆ నిందితులు వివరించినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. కేంద్ర ప్రభుత్వం దృష్టిని తమవైపు మరల్చడంతో పాటు కొన్ని కీలస సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్న ఉద్దేశంతోనే ఈ దాడి చేసినట్టు వాళ్లు అంగీకరించినట్టు సమాచారం. నిరుద్యోగం, రైతుల సమస్యలు, మణిపూర్ హింస లాంటి అంశాలపై ఆ నిందితులు తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. కావాలనే కలర్ స్మోక్ని సభలో వదిలామని, అలా అయినా తమ సమస్యలేంటో ప్రభుత్వం తెలుసుకుని వాటిపై చర్చిస్తుందన్న ఉద్దేశంతో ఇలా చేశామని తెలిపారు. "వాళ్లు కొన్ని సమస్యల విషయంలో తీవ్ర అసహనంతో ఉన్నారు. ఎలాగైనా ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యల్ని తీసుకెళ్లాలని అనుకున్నారు. అందుకే ఇలా దాడి చేశారు. భద్రతా ఏజెన్సీలు మాత్రం ఈ దాడి వెనకాల ఇంకేదైనా కుట్ర ఉందా అన్న కోణంలో విచారణ చేపడుతున్నాయి. ఎవరైనా వీళ్లను ప్రేరేపించి దాడి చేయించారా అన్న కోణంలోనూ విచారణ జరగనుంది". ఈ విచారణ సమయంలోనే నిందుతులు మరి కొన్ని కీలక విషయాలు వెల్లడించారు. ఎందుకు దాడి చేశారు..? ఎవరు దాడి చేయమని చెప్పారు అని ఢిల్లీ పోలీసులు ప్రశ్నించగా ఆసక్తికర సమాధానాలిచ్చారు. "మేం ఏ సంస్థకూ చెందిన వాళ్లం కాదు. మేం విద్యార్థులం, నిరుద్యోగులం. మా తల్లిదండ్రులు తోచిన పని చేసుకుని బతుకీడుస్తున్నారు. మాకు ఉద్యోగాల్లేవు. ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేయాలనుకుంటే మా గొంతు నొక్కేస్తున్నారు. అందుకే ఇలా చేశాం".

దాదాపు 18 నెలలుగా ఈ దాడి కోసం ప్లాన్ చేస్తున్నట్టు విచారణలో తేలింది. అంతే కాదు. ఈ నిందితులంతా సోషల్ మీడియా పేజీని ఫాలో అవుతున్నారు. ఈ దాడి చేసే ముందు నిందితుల్లో కొందరు సోషల్ మీడియాలో మహిళా రిజర్వేషన్లు, ప్రజాస్వామ్యానికి సంబంధించిన పోస్టు పెట్టినట్టు పోలీసులు వెల్లడించారు. ఇన్స్టాగ్రామ్లో స్టోరీలు కూడా పెట్టారు.

# లోక్ సభ నుండి 15 మంది విప్లక్ష ఎంపీల సస్పెన్షన్.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ డిసెంబర్ 14:
నిన్న పార్లమెంటులోకి ఇద్దరు అగంతకులు చొరబడి రచ్చరచ్చ చేసిన వ్యవహారంపై ఇవాళ విపక్షాలు నిరసనలకు దిగాయి. పార్లమెంటు భద్రతపై కేంద్రం సమాధానం చెప్పాలని కోరుతూ ఇరు సభల్లోనూ విపక్షాలు నిరసనలు చేపట్టాయి. హోంమంత్రి అమిత్ షా రాజీనామాకు డిమాండ్ చేశాయి. సభాపతులు ఎంత వారించినా విపక్షాలు శాంతించలేదు. ప్రభుత్వం కూడా నిన్నటి ఘటనపై ప్రకటన చేయకపోవడంతో విపక్షాలు మండిపడ్డాయి. ఈ క్రమంలో సభా కార్యకలాపాల్ని అడ్డుకుంటున్న ఎంపీల్ని సస్పెండ్ చేశారు. పార్లమెంట్‌లో భారీ భద్రతా ఉల్లంఘన నేపథ్యంలో సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించినందుకు 15 మంది విపక్ష ఎంపీలను లోక్‌సభ నుండి సస్పెండ్ చేశారు. ఎంపీల పేర్లను స్పీకర్ చదివి వారిపై సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు ప్రకటించారు. సస్పెండ్ అయిన 15 మంది ఎంపీల్లో తొమ్మిది మంది కాంగ్రెస్, ఇద్దరు సీపీఎం, ఒకరు సీపీఐ, ఇద్దరు డీఎంకే పార్టీల ఎంపీలున్నారు. వీరి సస్పెన్షన్ వెంటనే అమల్లోకి వచ్చింది. ఇవాళ సస్పెండైన వారిలో కాంగ్రెస్ ఎంపీలు మాణికం ఠాగూర్, ఎండీ జావేద్, వీకే శ్రీకందన్, బెన్నీ బెహనాన్, టీఎన్ ప్రతాపన్, హిబీ ఈడెన్, డీన్ కురియకోస్, జోతి మణి, రమ్య హరిదాస్, డీఎంకే ఎంపీలు కే కనిమొళి, ఎస్ఆర్ పార్థిబన్, సీపీఎం ఎంపీలు పీఆర్ నటరాజన్, ఎస్ వెంకటేషన్, సీపీఐ ఎంపీ కే సుబ్బరాయన్ ఉన్నారు. వీరందరినీ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగిసేవరకూ సస్పెండ్ చేశారు. అటు రాజ్యసభ నుంచి టీఎంసీ ఎంపీ డెరెక్ ఓబ్రెయిన్ ను సస్పెండ్ చేశారు.

భారీగా ఎంపీలపై సస్పెన్షన్ వేటు వేయడంపై కాంగ్రెస్ మండిపడింది. కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ కెసి వేణుగోపాల్ ఈ సస్పెన్షన్లను భయంకరమైన అప్రజాస్వామిక చర్యగా అభివర్ణించారు. నిన్న పార్లమెంట్‌లో జరిగిన షాకింగ్ సెక్యూరిటీ ఉల్లంఘనపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసినందుకు ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం భయంకరమైన, అప్రజాస్వామిక చర్య. ఒకవైపు, జవాబుదారీతనం డిమాండ్ చేసినందుకు ఐదుగురు ఎంపీలను సస్పెండ్ చేస్తారు, మరోవైపు, దానిపై ఎటువంటి చర్యలు లేవు. అక్రమార్కుల ప్రవేశాన్ని సులభతరం చేసిన బీజేపీ ఎంపీ.. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే.. బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌ను రబ్బర్ స్టాంప్‌గా మార్చింది.. ప్రజాస్వామ్య ప్రక్రియ నెపం కూడా మిగలలేదు" అని ఎక్స్‌లో రాశారు.



# అంగన్వాడి కేంద్రాల సేవలు యధాతధంగా జరగాలి.

**-అంగన్వాడీ సెంటరులు మూతపడకుండ చూడండి.**

**-ఇంఛార్జి జిల్లా కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 14:
అంగన్వాడీల నిరవధిక సమ్మె సందర్భంగా చంటి పిల్లలు, గర్భిణీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఇంఛార్జి జిల్లా కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన చాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అంగన్వాడి కార్యకర్తల ప్రత్యామ్నాయ సేవలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు మరియు ఆయాలు నిరవధిక సమ్మెలో పాల్గొని ధర్నా చేస్తున్న సందర్భంగా అంగన్వాడి సెంటర్లు మూతపడకుండ చంటి పిల్లలు, గర్భిణీలకు అంగన్వాడీ కార్యకర్తల సేవలు అందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను అదేశించారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఎంపీడీవోలు, ఐసిడిఎస్ సిడిపిఓలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఏపీఎం లు, డిప్యూటీ సీఈవో, డి ఆర్ డి ఏ పిడి, మున్సిపల్ కమిషనర్లు, సచివాలయ సిబ్బందికి సంబంధిత అంగన్వాడి సెంటర్లను అనుసంధానం చేసి అంగన్వాడి సెంటర్ల మనుగడకు ఎలాంటి అంతరాయం కలుగకుండా, అంగన్వాడి సేవలు యధాతథంగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు జిల్లా ఇంఛార్జి కలెక్టర్ అదేశించారు.

జిల్లాలో మెయిన్ అంగన్వాడీ సెంటర్లు 1620, మినీ అంగన్వాడీ సెంటర్లు 43 మొత్తం కలిపి 1663 అంగన్వాడీ సెంటర్లు పనిచేస్తున్నాయని...ఈ సెంటర్లద్వారా చంటి పిల్లలకు పంపిణీ చేసే పౌష్టికాహారము, పాలు, గుడ్లు, బాలామృతం, గర్భవతులకు మరియు బాలింతలకు పంపిణీచేసే బియ్యం, బ్యాల్లు, నూనె, వైయస్సార్ కిట్లు, పాలు మరియు గుడ్లు మొదలగు వాటిని లబ్ధిదారులకు సకాలంలో పంపిణీ చేసేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అందుకు పక్కగా ప్రణాళిక తయారు చేసుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో వున్నటువంటి అంగన్వాడీ సెంటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గతంలో లాగానే నడిచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి గారు సంబంధిత అధికారులను ఆదేశించారు

# అంగన్ వాడి టీచర్లు,హెల్పర్ల ధర్నా కు గౌరు చరిత మద్దతు.



ఆంధ్ర ప్రగతి పాణ్యం డిసెంబర్ 14:
కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని,కార్యకర్తలు డిమాండ్ చేశారు.గురువారం పాణ్యం లో అంగన్వాడి టీచర్లు,అంగన్వాడి ఆయాలు డిమాండ్ చేస్తూ చేపట్టిన ధర్నా కార్యక్రమంలో మద్దతు తెలిపిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జి శ్రీమతి గౌరవ చరిత రెడ్డి.అంగన్వాడీ కార్యకర్తలు సీఐటీయూ నాయకులు ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబరు ఒకటిని తక్షణమే రద్దు చేయాలని,సంపూర్ణ పోషణ మెనూ చార్జీలను పెంచాలనిరిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ,ప్రజా సంఘాల,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా వాసికి అత్యంత ఖరీదైన కీళ్ల మార్పిడి రివిజన్ ఆపరేషన్.

**-నంద్యాల సెవెన్ హిల్స్ హాస్పిటల్స్ నందు విజయవంతం. -శ్రీ కాత్యాయిని సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆపరేషన్లు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 14:
నంద్యాల పట్టణంలోని సెవెన్ హిల్స్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ నందు విజయవంతంగా మోకాల కీళ్ల మార్పిడి రివిజన్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విజయవంతంగా ఆపరేషన్ చేసిన ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడ మండలం గోపేపల్లి గ్రామానికి చెందిన జి కృష్ణారెడ్డి సుమారుగా 8 సంవత్సరాల క్రితం తిరుపతి పట్టణ నందు తన రెండు మోకాళ్ళకి కీళ్ల మార్పిడి ఆపరేషన్ చేయించుకున్నాడు.కానీ అనుకొని విధంగా టూ వీలర్ నుండి కింద పడటంతో తన కుడి కాలికి గాయం కారణంగా విపరీతమైన ఇన్ఫెక్షన్స్ అవటం వలన ఇన్ ప్లాంట్ తొలగించడం జరిగింది, దీనితో కేవలం రెండు సంవత్సరాలుగా మంచానికే పరిమితమయ్యారు.

అప్పటినుండి రివిజన్ ఆపరేషన్ కొరకు హైదరాబాద్ తిరుపతి చెన్నై వంటి పట్టణాలలో కన్సల్టేషన్ కొరకు సంప్రదించగా రివిజన్ మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స సుమారుగా 7 లక్షల నుండి పది లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలియజేశారు. దీనితో ఆర్థికంగా అంత డబ్బు పెట్టలేక ఆలోచనలో ఉన్నప్పుడు అదే పట్టణానికి చెందిన వైసిపి పుట్టపర్తి సమన్వయకర్త కొత్తకోట సోమశేఖర్ రెడ్డి కృష్ణారెడ్డిని



పరామర్శించి నంద్యాల జిల్లాలో సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ నందు కేవలం ఇంప్లాంట్ ఖర్చు పెట్టుకోగలిగితే ఆపరేషన్ మందులు అన్నీ ఉచితంగా చేస్తారని కృష్ణారెడ్డికి తెలియజేయడంతో తాను వెంటనే సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు సంప్రదించగా శ్రీ కాత్యాయిని సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వీరికి కేవలం 3 లక్షల రూపాయల ఇంప్లాంట్ ఖర్చుకె ఆపరేషన్ విజయవంతం చేశామన్నారు.ఈ సందర్భంగా సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటీ డైరెక్టర్ రెంటాల మారుతి కుమార్ మాట్లాడుతూ ఇదివరకే శ్రీ కాత్యాయని సేవా ట్రస్టు ద్వారా సుమారుగా 15 కి పైగా మోకాళ్ల కింద మార్పిడి ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరిగిందని మోకాళ్ల అరుగుదల తో



బాధపడుతున్న వారు ఎటువంటి అపోహలు లేకుండా శ్రీ కాత్యాయని సేవా ట్రస్ట్ ద్వారా సంప్రదించి మోకాళ్ల కీళ్ల మార్పిడి ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరుగుతుందని, కేవలం ఇంప్లాంట్ ఖర్చు మాత్రమే ఖర్చు అవుతుందని నంద్యాల మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

ఈ మోకాల కీళ్ల మార్పిడి ఆపరేషన్ కి సహకరించిన జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మరియు అనస్తీసియా డాక్టర్ మధుసూదన్ రెడ్డి వారి వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే భూమా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 14:
నంద్యాల పట్టణంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా అంగన్వాడీ వర్కర్స్ %చ% హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 3 వ రోజు నిరవధిక సమ్మెకు నంద్యాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మద్దతు తెలిపారు.భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ కనీస వేతనం,రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయలన్నారు, వారు పనిచేసిన కాలానికి ఇప్పటి వరకు జీతం కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు.అంగన్వాడీ వర్కర్స్ కి టీడీపీ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి మనోహర్ రెడ్డి,నంద్యాల,గోస్పాడు మండల కన్వీనర్లు గురునాధ్ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి,టీడీపీ మహిళ కార్యదర్శి గుర్రం లక్ష్మీ,రాజశేఖర్,సునీల్,నాగేశ్వర రావు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం.

**-అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నారు.**


**-నంద్యాల బిజెపి అసెంబ్లీ కార్యాలయం ప్రారంభం.**

**-నంద్యాల బిజెపి అసెంబ్లీ అభ్యర్థిగా "అభిరుచి మదు."**

**-బిజెపి కార్యకర్తల్లో ఉత్సాహం.**

**-బిజెపి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 14:
రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చాక అభివృద్ధి శూన్యమని ,అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు.నంద్యాలలో గవర్నమెంట్ ఆసుపత్రి ఎదుట నంద్యాల అసెంబ్లీ స్థాయి భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయం ను నంద్యాల అసెంబ్లీ బిజెపి కన్వీనర్ అభిరుచి మదు,నంద్యాల జిల్లా ఇంఛార్జి రమేష్ నాయుడు,జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి రిబ్బన్ కట్ చేసి కార్యకర్తల చప్పట్ల మధ్య ఘనంగా ప్రారంభించారు.అంతకుముందు నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షురాలు రాకతో ఊరేగింపు గా పార్టీ కార్యాలయం వరకు డప్పులు,తప్పెట్లు, పూల వర్షంలో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చాక అభివృద్ధి శూన్యమని,అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రజలకు ఈతకాయలు ఇచ్చి తాటికాయలు లాగేసుకున్న చందంగా మారిందని అన్నారు.రాష్ట్రంలో రైతులు,యువత,మహిళలు,భిసి,ఎస్సీ , ఎస్టీ వర్గాలకు న్యాయం చేయలేని ప్రభుత్వం అని ఆరోపించారు.రాష్ట్రంలో ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని యువతకు మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లలో 10 వేల మందికి ఇచ్చి చేతులు దులుపుకున్నారు అని విమర్శించారు.యువత ఇంజనీరింగ్,మెడిసిన్ చదివి ఉద్యోగాలు లేక ఇబ్బందులు ఎదురుకుంటున్నరని అన్నారు.పరిశ్రమలు తేసుకొనిరారు.ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వెళ్ళడం వల్ల ఉపాధి లేక వలసపోతున్నారు అన్నారు.జిల్లాల్లో ఆరు మండలాలు కరవు ప్రాంతాలుగా గుర్తించారని,మండలాల్లో వున్న ప్రజలు



కుటుంబ పోషణకు పక్క రాష్ట్రాలకు వలసపోతున్నారు అని పేర్కొన్నారు.ప్రభుత్వానికి అవగాహన లేదన్నారు.చదువు లేకపోయినా డబ్బు వున్నవారికి ఎంపి,ఎమ్మెల్యే,మినిస్టర్,సలహాదారులు వైసిపి పార్టీ లో వున్నారని పేర్కొన్నారు.వరదల్లో ప్రజలు పండిన పంట నష్టపోతే వరద ప్రాంతాల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి దూరం నుంచే చేతులు ఊపుతూ,ఆసుపత్రిలో బాధితులతో నగుతు,సిగ్గు పడుతూ పరామర్శించడం సిగ్గుచేటన్నారు.ఉల్లిగడ్డ కు వుర్లగడ్డ కు తేడా తెలియని ఏకైక ముఖ్యమంత్రిని రాష్ట్ర ప్రజలు చూశారని అన్నారు.నంద్యాలలో నేతలు 100 కోట్లు పెట్టీ గెలిచి 200 కోట్లు తినడం తప్పా ప్రజల కు చేసింది ఏమిలేదన్నారు.ప్రజలకు మంచిచేయలని నేతలకు లేదన్నారు.ప్రజలు బిజెపితో అభివృద్ధి జరుగుతుందని ఆశిస్తున్నారని అన్నారు.ఆంధ్రప్రదేశ్ లో బిజెపి బలోపేతానికి కృషి చేస్తుందని అన్నారు.జిల్లాలో బిజెపి లో యువరక్తం వురకలేస్తుందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా బూత్ కమిటీలు,మోర్చా కమిటీలు వేస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నామని పేర్కొన్నారు.వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అన్ని నియోజకవర్గాల్లో అసెంబ్లీ బరిలో బిజెపి అభ్యర్థులు



నిలబడతారు అన్నారు.37 మండలాల్లో 36 మండలాల్లో బూత్ , మొర్చా కమిటీలు పూర్తి అయ్యాయని అన్నారు.ఒకొక్క బూత్ కమిటీలో 11 మంది సభ్యులను ఏర్పాటుచేసి పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని అన్నారు.నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు నంద్యాల నియోజకవర్గం కార్యాలయం ఏర్పాటు చేశామని అన్నారు. నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ గా పార్టీ నియమించింది అన్నారు.వచ్చే ఎన్నికల్లో బిజెపి నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి గా పోటీలో ఉన్నానని అన్నారు.పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో బూత్ కమిటీలను బలోపేతం చేసేందుకు ప్రణాళిక రూపొందించామని అన్నారు.ప్రజల పక్షాన పోరాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పై పోరాటాలు,కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రజల్లోకి తీసుకొని వెళతానని అన్నారు.ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కశె ట్టి కృష్ణ మూర్తి,చంద్రశేఖర్, మేడా మురళీధర్,డాక్టర్ ఇంటి ఆదినారాయణ, తూము శివారెడ్డి,నిమ్మకాయల సుధాకర్, బ్రహ్మం,ముక్తియర్





బాషా,రాధాకృష్ణ,లక్ష్మి కాంతారెడ్డి,ఉపేంద్ర నాధ రెడ్డి,రాష్ట్ర మహిళా కార్యదర్శి శ్రీ లక్ష్మి,స్వాతి,చెన్నమ్మ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దానం దశాబ్దాల పెండింగ్ సమస్యకు మీ బిడ్డ శాశ్వత పరిష్కారం'

ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సేవలు అందించేందుకు జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో కలిసి మెరుగైన వైద్యం మీ బిడ్డ ప్రభుత్వంలోనే అందతోందని సీఎం జగన్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రారంభించుకున్న వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్లో వచ్చే ఫిబ్రవరి నాటికి కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ కూడా చేసి దేశానికే తలమానికంగా నిలవాలని మీ బిడ్డ వైద్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి సూచించినట్లు వివరించారు. రీసెర్చ్ సెంటర్లో కిడ్నీ వ్యాధిగ్రస్తుల ట్రీట్మెంట్ కోసం అన్ని విభాగాలతో పాటు డయాలసిస్ సెంటర్లు, ఆపరేషన్ థియేటర్లు మెరుగైన ప్రమాణాలతో ఏర్పాటు చేశామని, ఇక మీ ఆరోగ్య అవసరాలకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదంటూ సీఎం జగన్ భరోసా ఇచ్చారు. ఈ ఆసుపత్రిలో స్పెషలిస్ట్ డాక్టర్లు మొదలు ఇతర సిబ్బంది 375 మంది ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సేవలు అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని కిడ్నీ వ్యాధులను గుర్తించేందుకు ఏడు మండలాల్లో క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయిస్తామని పేర్కొన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అవసరమైన 37 రకాల ఔషదాలను స్థానికంగా ఉన్న అన్ని పీహెచ్ సీల మొదలు, రీసెర్చ్ సెంటర్ వరకు అందుబాటులో ఉంచి ప్రతి పేదవాడికి ఉచితంగా ఇంటి వద్దకే అందిస్తామని సీఎం జగన్ పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మందుల అందజేత నిర్మిరామంగా కొనసాగుతుందంటూ స్థానికులకు భరోసా ఇచ్చారు.

ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తులను ఆదుకునేందుకు మీ బిడ్డ మీకు తోడుగా ఉంటూ మానవత్వంతో అడుగులు వేశాడని సీఎం జగన్ పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ 2,500గా ఉన్న కిడ్నీ వ్యాధిగ్రస్తుల పెన్షన్ ను ఏకంగా రూ. 10,000 వేలకు పెంచామన్నారు. గత ప్రభుత్వంలో కిడ్నీ పేషెంట్ల కింద పెన్షన్ అందుకున్న వాళ్లు 3,076 మంది ఉండగా వారి కోసం గత ప్రభుత్వం నెలకు కేవలం రూ. 76 లక్షలు ఖర్చు చేసేవాళ్లని, మీ బిడ్డ ప్రభుత్వంలో ఏకంగా 13,140 మందిని పెన్షన్ల జాబితాలో చేర్చామని కేవలం పెన్షన్ల కోసమే నెలకు రూ. 12.54 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్ ప్రజలకు వివరించారు. ఉద్దానంలో అసలు ఈ సమస్య ఎందుకు వచ్చిందో మన ప్రభుత్వం కేంద్ర సంస్థలు ఐసీఎంఆర్ తో కలిసి సమగ్ర అధ్యయనం చేసిందని వివరించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో తీవ్రత ఎక్కువ ఉన్న వారిని గుర్తించి మెరుగైన ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. హార్వర్డ్, నార్త్ కరోలినా యూనివర్సిటీతో మన ప్రభుత్వం ఈ అంశంపై కలిసి పనిచేసిందన్నారు. రాష్ట్రంలో కిడ్నీ సమస్య ఎక్కడ ఉన్నా ఆదుకుని సమస్య శాశ్వత పరిష్కారం కోసం మీ బిడ్డ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి సమస్య ఉన్న మార్కాపురం ప్రాంతంలో మెడికల్ కాలేజీ స్థాపించి అందులో కిడ్నీ వ్యాధిగ్రస్తుల చికిత్స కోసం నెఫ్రాలజీ, యూరాలజీ విభాగాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు.

మీ బిడ్డ ప్రభుత్వంలో మీ బిడ్డ మీకోసం పనిచేస్తున్నట్లు చెప్పేందుకు నిజంగా గర్వంగా ఉందని సీఎం జగన్ పేర్కొన్నారు.

ఉద్దానం కిడ్నీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఏ నాయకుడూ ఊహించని విధంగా రూ. 700 కోట్లు ఖర్చు చేసి హీరమండలం రిజర్వాయర్ నుంచి 130 కిలోమీటర్ల మేర పైప్ లైన్ నిర్మించామన్నారు. ఇదీ మీపై మీ బిడ్డకు ఉన్న కమిట్మెంట్ అని సీఎం జగన్ పేర్కొన్నారు. 7 మండలాల్లోని 807 గ్రామాలకు సురక్షిత నీరు అందించే వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టు ద్వారా సురక్షిత నీరు అందిస్తున్నట్లు తెలిపారు. రెండో దశ కింద ప్రాజెక్టు ద్వారా మరిన్ని గ్రామాలకు నీరు అందిస్తామని సీఎం జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో కూడా ఉద్దానం సమస్య ఉండేదని. కానీ సమస్య పరిష్కారం మాత్రం మీ బిడ్డ ద్వారా జరిగిందన్న అంశాన్ని ప్రజలు ఆలోచించాలని సీఎం జగన్ విజ్ఞప్తి చేశారు. టీడీపీ హయాంలో ఈ సమస్యను ఎందుకు పట్టించుకోలేదో, మీ కష్టం ఎందుకు తీర్చలేదో ఆలోచించాలన్నారు. ఇద్దరి మధ్య తేడా ఒకటే మీ బిడ్డకు మీ పట్ల మనసుందని. పేదవాడు ఎలా బతుకుతున్నాడు, ఎలా మంచి చేయాలి. పేదరికం నుంచి ఎలా బయటపడేయాలన్న తాపత్రయం మీ బిడ్డలో ఉందన్నారు. చంద్రబాబుకు పేదల ప్రాణాలంటే లెక్కేలేదని విమర్శించారు. తన సొంత నియోజకవర్గం కుప్పం ప్రాంతానికి కూడా నీళ్లివ్వలేదన్నారు. ఏ ప్రాంతానికి నీళ్లిచ్చిన చరిత్ర చంద్రబాబుకు లేదని విమర్శించారు. సొంతూరికి నీళ్లివ్వని, పట్టించుకోని చంద్రబాబు ఉత్తరాంధ్ర మీద ఎంత ప్రేమ ఉంటుందని, ఉద్దానం మీద ఏం మమకారం ఉంటుందని సీఎం జగన్ ప్రశ్నించారు.

14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు తన వల్ల ప్రజలకు జరిగిన మంచి ఇది అని చెప్పుకునే ఒక్క పథకమైనా.. పనైనా ఉందా అని సీఎం జగన్ ప్రశ్నించారు. మాట ఇస్తే నిలబెట్టుకున్నారని చెప్పుకునేందుకు ఒక్క విషయం కూడా లేదన్నారు. ఇలాంటి చంద్రబాబు ఎన్నికలు వచ్చేసరికి పొత్తుల మీద, ఎత్తుల మీద, చిత్తుల మీద, కుయుక్తుల మీద ఆధారపడతారని విమర్శించారు. 2014 నుంచి 2019 వరకు కలిసి పొత్తులతో సాగిన టీడీపీ ప్రభుత్వంలో ఉద్దానం కిడ్నీ సమస్య ఎందుకు పరిష్కారించలేదని ప్రశ్నించారు. విశాఖను పరిపాలనా రాజధానిగా చేస్తామని మీ బిడ్డ అంటూ ప్రతిపక్షంలో ఉంటూనే అడ్డుకుంటున్నారని, ఉత్తరాంధ్రలో ఓ బిల్డింగ్ కట్టినా, అభివృద్ధి చేసినా.. సీఎంగా ఇక్కడే వచ్చి ఉంటానన్నా మెడికల్ కాలేజీలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు కడతామంటే ఏడుస్తారని విమర్శించారు. వేరే రాష్ట్రంలో శాశ్వత నివాసంగా ఉంటూ గజదొంగల ముఠాగా ఏర్పడి మన రాష్ట్రాన్ని దోచుకోవడం కోసం పడి ఏడుస్తున్నారని విమర్శించారు. పక్క రాష్ట్రం నాన్ లోకల్స్ మన సీఎం ఏం చేయాలి, మన రాజధాని ఎక్కడ ఉండాలి. మనమేం చేయాలని విమర్శలు చేస్తారని దీని ఎల్లో మీడియా బాకా ఊదుతుందని విమర్శించారు. ఈ విషయాలన్నీ ఇక్కడి ప్రజలు ఆలోచించాలని సీఎం జగన్ కోరారు.

అధికారంలో ఉన్నప్పుడు చేయని మంచిన మన ప్రభుత్వంలో చేస్తుంటే ఏడుపు అంటూ సెటైర్లు వేశారు. మీ బిడ్డ ప్రభుత్వం 2.10 లక్షల శాశ్వత ఉద్యోగాలు ఇచ్చినా.. 31 లక్షల ఇళ్ల స్థలాలు పేదలకు ఇచ్చినా.. రైతన్నకు అండగా నిలుస్తున్నా.. నాణ్యమైన వైద్యాన్ని పేదలకు హక్కుగా అందిస్తున్నా.. ఉత్తరాంధ్రలో రాజధానిని ఏర్పాటు చేసేందుకు అభివృద్ధి చేస్తున్నా.. పేదల ఖాతాల్లో ఏకంగా రూ. 2.40 లక్షల కోట్లను సంక్షేమం రూపంలో జమచేసినా ఏడుస్తున్నారని విమర్శించారు. ఈ ఏడుపుల్ని మరో 3 నెలలు భరించాలని ఎన్నికలు అనే ఆయుధంతో క్యాన్సర్ గడ్డను శాశ్వతంగా తొలగించాలని సీఎం జగన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాన్ని పెత్తందారులుగా మారి దోచుకోవాలని చూస్తున్న నాన్ లోకల్ పొలిటీషియన్లను ఎన్నికల తరువాత శాశ్వతంగా తరిమికొట్టాలని సూచించారు.

రాష్ట్రంలో రాజకీయ అవసరాల కోసం చంద్రబాబు ఓ దత్తపుత్రుడిని యాక్టర్ గా పెట్టుకుని అతనిపై ఆధారపడతారంటూ సీఎం జగన్ ప్రతిపక్షంపై విమర్శలు గుప్పించారు. ఈ దత్తపుత్రుడు పక్క రాష్ట్రం తెలంగాణలో ఇటీవలే జరిగిన ఎన్నికల్లో తన వాళ్లను పోటీకి నిలపగా.. స్వతంత్రంగా ఎన్నికల్లో నిలబడిన ఓ చెల్లెమ్మ బర్రెలక్కకు వచ్చినన్ని ఓట్లు కూడా రాలేదని విమర్శించారు. తెలంగాణలో పుట్టనందుకు తాను దురదృష్టంగా భావిస్తున్నా అంటూ డైలాగ్ లు కొట్టిన నాన్ లోకల్ ప్యాకేజీ స్టార్ చంద్రబాబు దత్తపుత్రుడుగా తిరుగుతున్నారంటూ అంటూ సీఎం జగన్ విమర్శించారు. పవన్ కళ్యాణ్ ఓ ప్యాకేజీ, మ్యారేజీ స్టార్ అంటూ చమత్కరించారు. తెలంగాణ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ కు వ్యతిరేకంగా డైలాగ్ లు కొట్టిన దత్తపుత్రుడికి తెలంగాణలో స్వతంత్రంగా ఎన్నికల్లో నిలిచిన చెల్లెమ్మ బర్రెలక్కకు దక్కిన ఓట్లు కూడా రాలేదని, కనీసం డిపాజిట్లు కూడా రాలేదని విమర్శించారు. దత్తపుత్రుడికి చంద్రబాబు మీద ప్రేమ తప్ప, రాష్ట్రంపై ప్రేమ లేదన్నారు.

ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందించేందుకు మరియు కిడ్నీ వ్యాధులపై పరిశోధనలు చేసేందుకు రూ. 85 కోట్ల వ్యయంతో పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు. మూడు బ్లాకులుగా 4 అంతస్తుల్లో ఆసుపత్రి నిర్మాణం. క్యాజువాలిటీ, రేడియో డయాగ్నోసిస్, పాథాలజీ, మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీ ల్యాబ్స్, సెంట్రల్ ల్యాబ్స్, నెఫ్రాలజీ, యూరాలజీ, జనరల్ మెడిసిన్, సర్జరీ, డయాలసిస్, పోస్ట్ ఆపరేటివ్/ఐసీయూ, రీసెర్చ్ ల్యాబ్ తో ప్రత్యేక వార్డులు.

సీటీ స్కాన్, 2డీ ఎకో, హై ఎండ్ కలర్ డాప్లర్, మొబైల్ ఎక్స్ రే (డిజిటల్), ధూలియం లేజర్ యూరో డైనమిక్ మిషన్ మొదలగు పరికరాలతో పాటు ఐసీయూ సౌకర్యాలు.

జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ వంటి వివిధ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ఇప్పటికే 42 స్పెషాలిటీ డాక్టర్ పోస్టులు, 60 స్టాఫ్ నర్సు పోస్టులు, 60 ఇతర సహాయ సిబ్బంది పోస్టుల భర్తీ కార్యక్రమం పూర్తి చేసిన జగనన్న ప్రభుత్వం.

సిక్కోలు వాసుల చిరకాల వాంఛను నెరవేరుస్తూ ఉద్దానం ప్రాంతంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధులు (క్రానిక్ కిడ్నీ డిసీజెస్) ప్రబలంగా ఉన్న ఏడు మండలాల్లోని అన్ని గ్రామాలకు "వైఎస్సార్ సుజలధార" ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసిన రక్షిత తాగునీటి సరఫరాకు చర్యలు

హీర మండలం రిజర్వాయర్ నుండి నీటిని తీసుకుని శుద్ధి చేసి పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలో 7 మండలాల్లోని 807 గ్రామాలకు రక్షిత నీటి సరఫరా...

ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న 6.78 లక్షల జనాభా 2051 నాటికి 7.85 లక్షలకు చేరుతుందన్న అంచనాతో అప్పటి అవసరాలకు కూడా సరిపోయే విధంగా ఒక్కొక్కరికి రోజుకు 100 లీటర్ల చొప్పున నీరు సరఫరా చేసేలా ప్రాజెక్టు రూపకల్పన.. ఇప్పటికే 613 గ్రామాలకు నీటి సరఫరా.. ఈ నెలాఖరుకు మిగిలిన గ్రామాలకు సైతం నీటి సరఫరా

గత ప్రభుత్వంలో డయాలసిస్ పేషెంట్లకు కేవలం రూ.2,500 చొప్పున పెన్షన్ ఇస్తే మన జగనన్న ప్రభుత్వం ఏకంగా రూ.10వేలకు పెంచి. ప్రతి నెలా 1వ తేదీన ఠంఛన్ గా లబ్దిదారుల గుమ్మం వద్దనే వాలంటీర్లచే పింఛన్ అందజేత.. ఇప్పటికే టెక్కలి, పలాస, సోంపేట, కవిటి, హరిపురం ఆస్పత్రుల్లో 74 మెషీన్లతో వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ సేవలు...

ఇలా వరుసగా 2019-20లో 37,454 సెషన్లు, 2020- 21లో 46,162 సెషన్లు, 2021-22లో 54,520 సెషన్లు, 2022-23లో 55,520 సెషన్లు, 2023-24 లో (అక్టోబర్ నాటికి) 38,513 సెషన్ల చొప్పున కిడ్నీ బాధితులకు డయాలసిస్ సేవలు అందించిన జగనన్న ప్రభుత్వం.. ఇప్పుడు దీనికి అదనంగా మరింత మెరుగైన సేవలు అందించేందుకు కిడ్నీ రీసెర్చ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్.

వైద్య పరీక్షల కోసం ఉద్దానం ప్రాంతంలోని 18 పీహెచ్ సీలు, 5 యూపీహెచ్ సీలు, 6 సీహెచ్ సీలలో సెమీ ఆటో ఎనలైజర్స్. ఎలక్ట్రోలైట్ ఎనలైజర్స్, యూరిన్ ఎనలైజర్స్ ఏర్పాటు.. గత ప్రభుత్వంలో డయాలసిస్ రోగులకు 20 రకాల మందులు మాత్రమే అరకొరగా అందజేస్తే.. ప్రస్తుతం ఇక్కడ ప్రతి ఆస్పత్రిలో 37 రకాల మందులు అందుబాటులో ఉంచిన జగనన్న ప్రభుత్వం.. కొత్త కేసుల గుర్తింపునకు నిరంతరాయంగా కొనసాగుతున్న స్క్రీనింగ్.. వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్ లో పనిచేసే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్ వో) లకు ప్రత్యేక యాప్...

స్క్రీనింగ్ అనంతరం అనుమానిత లక్షణాలున్న వారి నుంచి రక్త నమూనాలు సేకరించి సీరమ్ క్రియాటినిన్ పరీక్షల కోసం సమీపంలోని పీహెచ్ సీలకు పంపించి నిర్ధారిత పరీక్షల అనంతరం చికిత్స అందించేలా చర్యలు చేపట్టామన్నారు.

# నిర్వాసిత నివాసాలకు భరోసా.

**పులి"చింత"ల నిర్వాసితుల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కు జీవో జారీ చేసిన ప్రభుత్వం. - పది సంవత్సరాలుగా పోరాడుతున్న 1200 కుటుంబాలు.**

**మంత్రి అంబటి చొరవతో జీవో జారీ - హర్షం వ్యక్తం చేస్తూ అంబటిని సత్కరించిన నిర్వాసిత కుటుంబాలు**

సత్తెనపల్లి :- రాజుపాలెం మండల పరిధిలో మండల కేంద్రం, చౌటపాపాయిపాలెం, రెడ్డిగూడెం ప్రాంతాలలో ఉన్న పులిచింతల నిర్వాసితుల ఇళ్ల స్థలాల వెతల పరిష్కారానికి మార్గం సుమగమయింది. గత పదేళ్లుగా 1200 ల కుటుంబాలు రిజిస్ట్రేషన్ హక్కు కోసం నేతలందరి చుట్టూ తిరిగినా పరిష్కారం కాని సమస్యకు రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు ప్రత్యేక చొరవ తీసుకొని ఇళ్ల స్థలాల హక్కుదారులు రిజిస్ట్రేషన్ చేసుకునేలా ప్రభుత్వం నుంచి జీవో జారీ చేయించారు . ఆయా కుటుంబాలకు నివాసిత భరోసాను, వారి స్థలాలకు విలువను తీసుకువచ్చారు .ఈ సందర్భంగా నిర్వాసిత కుటుంబాల నాయకులు బుధవారం సాయంత్రం మంత్రి అంబటి నివాసములో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి,శాలువాతో సత్కరించి అంబటికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నిర్వాసిత కుటుంబాలకు ఆత్మ గౌరవాన్ని కలిగించారని హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 17వ తేదీన రాజుపాలెం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, మంత్రివర్యులకు సన్మానం చేస్తున్నామని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, పక్కాల సూరిబాబు, మర్రి సుబ్బారెడ్డి ,దొంతి రెడ్డి



శ్రీనివాసరెడ్డి ,పాల్వాయి ఆదినారాయణ పాశం నరసింహారావు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

# రీ సర్వే ప్రక్రియ ను త్వరితగతిన పూర్తి చేయాలి

**- గోదాముల నిర్మాణంలో కర్నూలు జిల్లా అగ్రగామి... - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి...**

కర్నూలు , డిసెంబర్ , 14 :-ప్రజాసమాచార్, రాష్ట్రంలో మూడో దశ రీ సర్వే కు సంబంధించి గ్రౌండ్ ట్రూత్, గ్రౌండ్ వాల్యుయేషన్ త్వరగా పూర్తి చేయాలని, ఫైనల్ ఆర్ ఓఆర్ సిద్ధం చేయాలని , స్టోన్ ప్లాంటేషన్లు కూడా వెంటనే పూర్తి చేసే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి ఆదేశించారు..

గురువారం ఉదయం విజయవాడ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ ల తో వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మరియు జిల్లా అధికారులు మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఈ సమావేశంలో పాల్గొన్నారుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనులు నిమిత్తం ఇవ్వవలసిన భూములు అవార్డు పాస్ అయిన వెంటనే వారికి అప్పజెప్పాలని ఆదేశించినారు. ప్రభుత్వ గోదాముల నిర్మాణాలలో రాష్ట్రంలో కర్నూలు , పల్నాడు , నంద్యాల , అనంతపురం జిల్లా లు ముందు వరుసలో ఉన్నాయని అభినందించారు. ఈ విధంగా మిగతా జిల్లాలు కూడా చొరవ తీసుకోవాలని ఆదేశించినారు. 150 జన ఔషధీ కేంద్రాల ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గతవారం మాచంగ్ తుఫాను వల్ల నష్టపోయిన పంటల వివరాలు పూర్తిగా సేకరించాలని, నష్టపోయిన రైతులకు వెంటనే ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. తడిసిన ధాన్యాన్ని కొనే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.జగనన్న పాల వెల్లువ స్కీమ్ కొరకు డిసిసిబి ద్వారా ఆధార్ కార్డు , మొబైల్ సౌకర్యం వినియోగించుకుని కేవలం అరగంటలో లోన్ ఇప్పించే చర్యలు త్వరలో చేపట్టనున్నట్లు ప్రధాన కార్యదర్శి తెలియజేశారు. ఈ మొబైల్ యాప్ ద్వారా పాడి పరిశ్రమకు విరివిగా లోన్లు ఇప్పించి పాల ఉత్పత్తి అభివృద్ధి కి కలెక్టర్లు కృషిచేయాలని ఆదేశించారు.ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (ప్రధానమంత్రి జన్ మాన్) పథకం ద్వారా ఆదివాసీలకు ఇల్లు నిర్మించు కార్యక్రమము అమలు అయ్యేలా చూడాలన్నారు..ప్రస్తుతము రెండవ దశ లో ఉన్న 4.18 లక్షల గృహాల ఇళ్లు ఫిబ్రవరి మొదటి వారానికి పూర్తి కావాలని , ఈ విషయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పూర్తి బాధ్యత వహించి ఇళ్ళ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు..వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించడం లో దేశంలో ఆంధ్రప్రదేశ్ 5వ స్థానంలో ఉన్నదని , ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను అవసరమైన ప్రజలకు అందించే చర్యలు చేపట్టాలని తెలియజేశారు.నిర్మాణాలు పూర్తి చేసుకున్న వైయస్సార్ హెల్త్ క్లినిక్ , రైతు భరోసా కేంద్రాలు , గ్రామ సచివాలయ భవనాలు వెంటనే సంబంధించిన శాఖలకు అప్పజెప్పే చర్యలు చేపట్టాలని ఆదేశించినారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య , డిఆర్ఓ మధుసూదన్ రావు , జిల్లా పరిషత్ సీఈవో , ఎస్ ఈ పంచాయతీరాజ్ , ఎస్ ఈ ఆర్ డ బ్ల్యూ ఎస్ , జిల్లా వ్యవసాయ అధికారి , జిల్లా పశుసంవర్ధక అధికారి , ఉద్యాన శాఖ అధికారి ,సర్వే అధికారులు , హౌసింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో స్థానిక పోరుపై ఆసక్తి

## - అప్పుడే పరోక్ష ప్రచారాల్లో నేతలు

నిజామాబాద్,డిసెంబర్14 :

2014 నుంచి 2023 వరకు గత ప్రభుత్వంలో స్థానిక సంస్థల బలోపేతం అయ్యాయి. అధికార వికేంద్రీకరణలో భాగంగా జిల్లాలు, మండలాలు, కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటుతో పాటు కొత్త మండల పరిషత్‌లు ఆవిర్భవించాయి. గతంలో ఉన్న మండల పరిషత్‌ల రూపురేఖలు మారాయి. గత ఎన్నికల్లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని జడ్పీ చైర్మన్ పీఠాలు, మండలాల్లో ఎంపీపీ పదవులన్నీ బీఆర్ఎస్ ఖాతాలోకే వచ్చాయి. అరకొర స్థానాలతోనే కాంగ్రెస్, బీజేపీ సరిపెట్టుకున్నది. బీఆర్ఎస్‌లోని ద్వితీయ శ్రేణి నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికలు మంచి అవకాశంగా ఉపయోగపడనున్నాయి. నిజామాబాద్ జిల్లాలో ప్రస్తుతం 29 పాత మండలాల్లో 530 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో 27 మండలాల పరిధిలో 4932 మంది వార్డు సభ్యులున్నారు. అలాగే 299 మంది ఎంపీటీసీ స్థానాలు 27 మండలాలకు జడ్పీటీసీలున్నాయి. కామారెడ్డి జిల్లాలో 22 పాత మండలాల పరిధిలో(ప్రస్తుతం 25 మండలాలు) 4642 వార్డు మెంబర్లు, 236 ఎంపీటీసీలు, 22 మంది జడ్పీటీసీలు ఉన్నాయి. బాన్సువాడ, ఎల్లారెడ్డి, భీమ్‌గల్ మాదిరిగా కొన్ని మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలుగా మారడంతో వాటిని మండల పరిషత్ నుంచి తొలగించడం ద్వారా భౌగోళిక స్వరూపంలో మార్పులు చోటు చేసుకున్నాయి. కేసీఆర్ సంకల్పంతో గతంలో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలతో కూడా జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో మార్పులు, చేర్పులు జరగడం ద్వారా మెండుగా రాజకీయ అవకాశాలు సైతం కల్పించబడ్డాయి. ఉమ్మడి జిల్లా పరిషత్ పరిధిలో గతంలో 583 ఎంపీటీసీ స్థానాలుండగా కామారెడ్డి జిల్లాలో పాత ఎంపీటీసీ స్థానాలు 256, నిజామాబాద్ జిల్లాలో 327 ఎంపీటీసీ స్థానాలు కేటాయించారు. పునర్విభజనలో పలు విలీన గ్రామాలను తీసివేయడం ద్వారా అనేక చోట్ల ఎంపీటీసీ స్థానాలు కొన్ని రద్దు చేయబడ్డాయి. దీంతో ప్రస్తుతం కామారెడ్డిలో 236 ఎంపీటీసీ, నిజామాబాద్ లో 299 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఎంపీటీసీ స్థానాల పునర్విభజనను గత ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహించడం ద్వారా కొత్త ఎంపీటీసీ స్థానాలను, జడ్పీటీసీ స్థానాల పరిధితో స్థానిక సంస్థలు బలోపేతమయ్యాయి.